


# అపరాధిని

రాధారాఘవ్

పసిపిల్లలలో అమాయకత్వం ఉంది. దేవత్వం ఉంది. రాక్షసత్వమూ ఉంది. ఇవన్నీ సహజమైనవే. పసివారు చేసే పనులకు అర్థం ఉండవచ్చు; ఉండకపోవచ్చు ఏమైనా తత్ఫలితంగా ఇతరులకన్న అధికంగా పసివారే నష్టపోతారేమో అనిపిస్తుంది ఒకొక్కప్పుడు.

"అమ్మా! తమ్ముడేడీ? నాకు తమ్ముడు కావాలమ్మా. మనింటికి రమ్మను. ఇంకెప్పుడూ కొట్టను" అంది పాప. వాళ్లమ్మ పాపను హృదయానికిహత్తుకుని నిశ్శబ్దంగా రోదించ సాగింది. ఇదివరకు, తమ్ముడు కడుపులో ఉన్నప్పుడు, తమ్ముడు కావాలమ్మా అనడిగితే, ఆప్యాయంగా తనను దగ్గరకు తీసుకుని ఆనందంతో ముద్దుపెట్టుకున్న అమ్మలో ఈ పరిణామమేమిటో చిన్నారి పాపకేం తెలుసు?

విషాద గంభీరాలతో నిశ్శబ్దంగా ఉంటున్న ఆ యింటిలో మౌనాన్ని భంగపరుస్తూ పాప, తమ్ముడు పేరెత్తినప్పుడెల్లా, కన్నీటిని వర్షిస్తున్న పెద్దవారి హృదయాలలోని ఆంతర్యాన్ని ఆ పసి హృదయం ఏం అర్థం చేసుకోగలదు?

* * *

లేడిపిల్లలా ఛెంగు ఛెంగున గంతుతూ ఎక్కడినుంచో లోపలికి పరుగెత్తుకు వచ్చింది, మూడేళ్ల పాప ఉష. పూర్ణగర్భంతో, పౌర్ణమి నాటి చంద్రుని నిండుతనాన్నంతా తనలో నింపుకుని, తన కడుపుపంటనుగూర్చి తీయని కలలు కంటున్నది వాళ్లమ్మ. నెమ్మదిగా వాళ్లమ్మదగ్గరకు చేరి, ఎంతో ప్రేమగా వాళ్లమ్మ పొట్టమీద తన బుల్లిచెయ్యివేసి నిమురుతూ, "అమ్మా! మరి నీ పొట్టలోంచి బుల్లి తమ్ముడెప్పుడొస్తాడు? త్వరగా రమ్మనమ్మా. ఎంచక్కా గీతా వాళ్ల తమ్ముడులా మేమిద్దరం ఆడుకోవద్దూ, మరి?" అంది పాప, తళతళా మెరుస్తున్న కళ్లను చక్రాల్లా గిరగిర త్రిప్పుతూ.

పాప మాటలకు నవ్వు వచ్చింది వాళ్లమ్మకు. పొట్టమీదనుంచి పాప చేతులు తీసి, కూతురిని దగ్గరకు లాక్కుని ముద్దులవర్షం కురిపిస్తూ, "నా పొట్టలో తమ్ముడున్నట్లు నీకెవరు చెప్పారూ?" అంది.

"ఆఁ. నాకూ తెలుసులే. పొట్టలో బుల్లిపాప ఉందిగాబట్టే నీ పొట్ట అంత పెద్దదిగా ఉంది. నాకు ప్రక్కింటి బామ్మగారు చెప్పారుగా" అంది ఏదో పరమసత్యం తెలుసుకువచ్చినదానిలా.

"ఏమని చెప్పారుటా?"

"'మీ అమ్మ కడుపులో బుల్లి తమ్ముడున్నాడు. నాలుగు రోజుల్లో పుట్టేస్తాడు. అప్పుడు నీపనవుతుందిలే. ఇంక అందరూ తమ్ముడినే ఎత్తుకుంటారు. తమ్ముడికే అన్నీ యిస్తారు. మీ అమ్మ తమ్ముడినే ప్రక్కలో పడుకోబెట్టుకుంటుంది' అన్నారమ్మా...... అయినా ఆ బామ్మగారికి ఏమీ తెలీదుగదమ్మా? తమ్ముడు పుట్టేక ఇద్దరం చక్కగా ఆడుకుంటాం కదూ?"

"అవునమ్మా. ఆడుకుందురుగానేం."

"మరెప్పుడు పుడతాడమ్మా తమ్ముడు? అందరికీ తమ్ముళ్లున్నారు. నాకే లేరు. త్వరగా పుట్టమని చెప్పమ్మా" అంది మారాంచేస్తూ.

"మరింకేమీ చెప్పక్కర్లేదూ తమ్ముడితో?"

"చెప్పమ్మా. అక్క, 'ఇద్దరం ఆడుకుందాం; త్వరగా వచ్చేయమని చెప్పమంది' అని చెప్పు..... ఊహు. నవ్వుతున్నావ్. నువ్వు చెప్పమ్మా, త్వరగా పుట్టమని. నువ్వు పుట్టమంటే పుట్టేస్తాడు!" అంది.

"ఇదిగో. అంత తొందరైతే ఎలా మరి? నాలుగు రోజుల్లో పుట్టేస్తాడుగా" అంది వాళ్లమ్మ.

పాప కొంచెంసేపు ఏదో ఆలోచిస్తూ మౌనంలో పడింది. ఆమె చిన్నారి మస్తిష్కంలో ఏవేవో ఆలోచనలు గజిబిజిగా సుళ్లు తిరుగుతున్నాయి. హఠాత్తుగా ఏదో జ్ఞాపకం వచ్చి, "అమ్మా!" అంది చటుక్కున.

"ఇంకేమిటమ్మా నీ ధర్మసందేహం?" అంది వాళ్లమ్మ.

"అత్తయ్యగారి కమలకేం తమ్ముడూ, చెల్లెలూకూడ ఉన్నారమ్మా. నాకూ అలాగే పుట్టించవూ?" అంది.

ఆవిడ నవ్వాపుకోలేకపోయింది. "అలా ఒక్కసారే ఎలా పుడతారమ్మా? అలా పుట్టరు" అంది.

పాపకు భలే కోపం వచ్చింది. 'ఛీ! ఈ అమ్మ ఎప్పుడూ ఇంతే. ఏం తెలీదు. అన్నిటికీ ఇలాగే నవ్వుతుంది' అనుకుంది. ఆ వెంటనే ఉక్రోషమూ వచ్చింది. "తమ్ముడూ, చెల్లెలే కాదు. బోలెడుమంది పుట్టచ్చు. అందుకే నాన్నగారు అమ్మకేమీ తెలీదుకదూ అంటారు. మన కుక్కకు నాలుగు పిల్లలు ఒక్కసారే పుట్టలేదూ? పిన్నిగారింట్లో పిల్లిపిల్లకు బోలెడు పిల్లి పాపాయిలు లేవూ? మరి అప్పుడెలా పుట్టాయి? ఇప్పుడూ అలాగే నువ్వు తమ్ముడినీ, చెల్లెలినీ పుట్టించు. లేకపోతే నాన్నగారితో చెప్తానంతే!" అంటూ బెదిరించింది. ఆ వేళ పాప మాటలకు యింట్లో అందరూ పొట్టలు పగిలేలా నవ్వారు.

* * *

ఆ వేళ ఉష నిద్ర లేచేసరికి ఇల్లంతా ఏక హడావుడిగా ఉంది. "ఉషా! ఇవ్వేళ పేచీలు పెట్టకుండా, త్వరగా స్నానం అదీ చేసెయ్యాలి, తెలిసిందా? నీకు బుల్లి తమ్ముడు పుడుతున్నాడు. ఆస్పత్రికి వెళ్లి చూసొద్దాం. త్వరగా తయారవు" అంటూ వాళ్ల పిన్ని వచ్చింది.

అరగంటకల్లా చక్కగా ముస్తాబయి వాళ్ల పిన్నితో ఆస్పత్రికి వచ్చింది ఉష. "పాపా! నీకు తమ్ముడు పుట్టాడమ్మా. బుల్లితమ్ముడు. చూద్దువుగాని రా" అంటూ ఎదురువచ్చి తీసుకువెళ్లింది వాళ్ల అమ్మమ్మ.

గదిలో మంచంమీద అమ్మ పడుకుని ఉంది. ఆ ప్రక్కనే చిన్న ఉయ్యాలలో, తనకు పుట్టిన తమ్ముడటా — పడుకుని ఉన్నాడు. అమ్మ దగ్గరకు పిలిచి ముద్దుపెట్టుకుని, "తమ్ముడు కావాలన్నావుగా? వచ్చాడు. చూశావా మరి?" అని అడిగింది.

పాప సిగ్గుతో మొగ్గలా ముడుచుకుపోతూ,


దుబారాచేయడాన్ని ప్రతిఘటించండి
దేశసంపదను వృధాకానీయకండి

# తరచుగా మూత్ర విసర్జన

చక్కెరతోగాని, చక్కెర లేకుండగాని తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకు రోగిని మృత్యుసమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరంభంలో శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడలవద్ద తిమ్మిరి, సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూవుంటవి. ఈ లక్షణాలు గోచరించటంతోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమితదాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో సంకటం, బరువు తగ్గటం, శరీరమంతా పొక్కులు, కీళ్లవాతం, కళ్లపొర, టి. బి., కురుపులు, రాచపుండు, తదితర తీవ్రవ్యాధులకు గురికావలసి వస్తుంది. "వీనస్ చారం" బిళ్లలు వాడి వేలాదిమంది శమనంపొంది మృత్యువాత పడకుండా తప్పించుకున్నారు. "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యూనాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారు చేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ,లేదా మూడవ రోజునుంచే అమితదాహం, మూత్రంలో చక్కెర తగ్గి, తరుచుగా మూత్రవిసర్జన చేయటం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారం" ఖర్చు తక్కువ. నిరపాయమయినది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠినపథ్యాలుకానీ, ఉపవాసాలు చేయవలసిన అవసరంకానీ వుండవు. రోగులు పుష్టికోసం బలప్రవర్ధకమైన వివిధపదార్థాలను భుజించవచ్చును, కోరినవారికి పూర్తి వివరాలుకల సారస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు 8-75 న.పై. ప్యాకింగ్,పోస్టేజి వుచితం.

**(Selling Agents):**

**Barrys Commercial Corporation (WHA)**
**27/A Dhurumtollah Street, Calcutta-13.**

"తమ్ముడు కాదమ్మా. అది రబ్బరు బొమ్మ" అంది. అందరూ ఫక్కున నవ్వారు. అదే సమయంలో ఉయ్యాలలో పాప కేర్‌మన్నాడు. కేర్ కేర్‌మని ఏడ్చే ఆ బొమ్మలాంటి పాపకేసి వింతగా చూసింది ఉష.

"బొమ్మ కాదమ్మా. తమ్ముడు. ఇంకొంచెం పెద్దయితే నీ అంతయి నీతో ఆడుకుంటూ కబుర్లు చెప్తాడు" అంది వాళ్ల అమ్మమ్మ.

కాని బొమ్మలా ఉన్న ఆ తమ్ముణ్ణి చూసేసరికి పాపకు అంత తృప్తి కలుగలేదు. తనూహించిన తమ్ముడికి, ఈ పాపకు సహస్రాంతం తేడా ఉంది. తమ్ముడూ, తనూ చెట్టపట్టాలేసుకు తిరగాలనీ, బంతితో ఆడుకోవాలనీ, చిన్న సైకిల్ తొక్కుకోవాలనీ ఏమేమో ఊహించుకుంటూ తమ్ముడుకోసం ఎదురు చూసింది. కాని, అంతా తారుమారు కావడంతో మౌనంగా అలా కూర్చుండిపోయింది.

ఆ మర్నాటికి పాప తన మనస్సును కొంచెం సంతృప్తి పరుచుకోగలిగింది. చిన్న చిన్న కాళ్ళు, చేతులు, బుల్లి వేళ్లు, ఆ పాదాలు, ఆ నోరు అన్నీ ముచ్చటగా చూస్తూ సరదాపడసాగింది. ఆ తరువాత తరువాత "అమ్మమ్మా! తమ్ముణ్ణి నా ఒళ్ళో పడుకోబెట్టు" అంటూ మారాంకూడ చేస్తూ ఉండేది. ఒక్కోరోజున తమ్ముడిని తనతో కూడ ఇంటికి తీసుకువెళ్తాననీ, తమ్ముడు రాకపోతే తనూ యింటికి రాననీ పేచీలు పెట్టేది. రోజూ బొమ్మలు తీసుకువచ్చి తమ్ముడిని ఆడుకోమని యిచ్చేది. బిళ్లలు, బిస్కట్లు అన్నీ తీసుకువచ్చి తినమంటూ ఆ బుల్లి గుప్పిళ్లు విప్పి అందులో పెట్టేది. ఎన్నిచ్చినాగాని వాటికేసి చూడకుండా, తనతో మాట్లాడని ఆ తమ్ముడిని చూసి ఎంతో బాధపడేది కూడ. "తమ్ముడికి నామీద కోపం వచ్చిందమ్మా. నాతో మాట్లాడ్డంలేదు. నేనిచ్చిన బొమ్మలతో ఆడుకోవడంలేదు. నేను స్వీట్లు యిస్తే తీసుకోవడం లేదు" — అనేది దిగాలుగా.

"లేదమ్మా. ఇంకా తమ్ముడు చిన్నపిల్లాడు. ఏమీ తెలీదు. ఇంకొంచెం పెద్దవనీ" — అనేది వాళ్లమ్మ.

ఆవేళ ఉషా వాళ్లమ్మను ఆస్పత్రినుంచి యింటికి తీసుకువచ్చారు. ఉష ఆనందానికి, హడావుడికి అంతే లేదు. గీతావాళ్లనూ తీసుకువచ్చి బొమ్మలాంటి తన బుల్లి తమ్ముడిని గర్వంగా అందరికీ చూపించసాగింది. వాళ్ళు కూడ, "ఎంత చిన్నపిల్లాడో! ఎంచక్కా బుల్లి బుల్లి పాదాలు, బుల్లి బుల్లి వేళ్ళు!" అంటూ ముచ్చటగా చూడసాగారు.

ఆవేళ మధ్యాహ్నం, ఉష దృష్టిలో మహాపరాధమైన ఘోర సంఘటన ఒకటి ఆమె కళ్ళబడింది. ఇన్ని రోజులూ ఆస్పత్రికి వెళ్లుతూ వస్తూ అయితే ఉందిగాని, ఈ దృశ్యం, ఇంత వరకూ కంటబడలేదు. తన తమ్ముడు వాళ్లమ్మ ప్రక్కలో పడుకుని ఉండటమేకాక, వాళ్లమ్మ దగ్గర పాలు త్రాగుతున్నాడు కూడ. ఇంక పాప ఎలా సహించుకోగలదు? వెంటనే అల్మయిరా దగ్గరకు కుర్చీ లాక్కెళ్లివేసి, ఎక్కి తన పాలసీసా, గ్లాసూ అన్నీ మంచందగ్గరకు తెచ్చి, "అమ్మా! తమ్ముడికి పాలు కొట్టి పట్టించమ్మా. నువ్వివ్వద్దు" అంది.

"అప్పుడే తమ్ముడిమీద ఈర్ష్య మొదలయిందీ?" అంటూ అందరూ నవ్వారు.

వాళ్ల అమ్మమ్మ వచ్చి, పాలసీసా అవీ తీసి తిరిగి అల్మయిరాలో దాచేసింది.

చిన్నారి ఉషకు చాలా బాధగా ఉంది. "అమ్మ ప్రక్కలో పడుకోకూడదు"! అంటూ తనను అమ్మ మంచంమీద పడుకోనివ్వడంలేదు. అమ్మకూడ తనను పడుకోబెట్టుకోకుండా ఎక్కువసార్లు తమ్ముడినే పడుకోబెట్టుకుంటున్నది. తమ్ముడు పుట్టినప్పటినుంచీ తనకు తలదువ్వడం, ముస్తాబు చెయ్యడంకూడ మానేసింది. అస్తమానూ తమ్ముడికే అన్నీ చూస్తూ, తమ్ముడున్న గదిలోనే ఉంటున్నది. తనకంటే కూడ తమ్ముడంటేనే ఎక్కువ యిష్టంగా ఉంది అమ్మకు. ఆ చిన్న మెదడులో ఆలోచనలు ఇలా రగులుకుంటున్నాయి.

తమ్ముడిమీద ఈర్ష్య ఒక సంఘటనతో మరింతెక్కువయింది పాపకు. ఆవేళ యింట్లో చాలా హడావుడిగా ఉంది. తమ్ముడిని ఉయ్యాలలో పెడుతున్నారట. చాలా మంది వచ్చారు. అందరూ క్రొత్త బట్టలు, బొమ్మలు ఎన్నెన్నో తెచ్చి తమ్ముడికివ్వసాగారు. ఇంట్లో తనుండగా, తనను కాదని, నిన్నకాక మొన్న పుట్టిన యీ చిన్న తమ్ముడికే అందరూ అన్నీ ఇస్తున్నారు. అందుకే కాబోలు ఆవేళ ఆ బామ్మగారన్నారు— 'నీకు తమ్ముడు పుడుతున్నాడులే; ఇంక నీకేమీ ఉండవు; అన్నీ తమ్ముడికే' — అని. బయటివాళ్ళకు కూడ తమ్ముడంటేనే ఇష్టంలా ఉంది. ఆ చిన్న మనస్సంతా అందరిమీద కోపం, తమ్ముడిమీద తెలీని ఈర్ష్యతో నిండిపోయింది.

ఈ తమ్ముడిని గురించేకదా అందరూ తనను అలక్ష్యం చేస్తున్నారన్న కోపంతో అప్పుడప్పుడు తమ్ముడిని కొట్టసాగింది. దానితో అందరూ పాపమీద కోప్పడడం మొదలుపెట్టారు. అంతవరకూ తమ్ముడు ఒక్కడిమీదే ఉన్న కోపమంతా యింట్లో అందరిమీదకూ కూడ ప్రసరించింది. అడపాతడపా, ఎవరూ చూడకుండా చూసి వెళ్లి, తమ్ముడికి భయభక్తులు చెప్పివచ్చి, తిరిగి అందరిచేతా చివాట్లు తినేది. అప్పటినుంచీ ఇంట్లో అందరూ, పాప పిల్లాడిదగ్గరి కెళ్లినప్పుడెల్లా ఒక కన్నువేసి చూస్తూండేవారు.

ఒక రోజు ఆ గదిలో ఎవరూ లేరు. పాప తమ్ముడి దగ్గరికెళ్లి కూర్చుని మాటలు నేర్పుతున్నది. "అమ్మ!, నాన్న! — అను....అమ్మ! అను" — అంది. ఎంతకూ తిరిగి అనకపోయేసరికి కోపంతో రెండు కొట్టింది. చంటిపిల్లాడు కేర్‌మన్నాడు. ఇంట్లో అందరూ పరుగెత్తుకు వచ్చారు. తప్పుచేసినదానిలా, మంచానికి ఒక ప్రక్కగా నిలబడిపోయిఉంది పాప. అందరూ,


బంగారం లేకుండా
జీవించవచ్చుకాని
బానిసలుగా మాత్రం
జీవించలేం

లత సాహిత్యం

లతగారు రచించిన నవరచనలు

తిరగబడిన దేవతలు 3-50, రక్తపంకం 2-50, ఆలేఖ్య 5/- మొత్తం 11/- ఖరీదుగల నవలలు రు. 10/- కే పోస్టేజీ మేమే భరించి ఉగాది కానుకగా పంపగలము. వారి అభిమానులు ఈఅవకాశాన్ని వినియోగించుకోగలరని ఆశిస్తున్నాం. వంశీ ప్రచురణలు, హనుమాన్‌పేట విజయవాడ—3.

దగ్గు నివారిణి తిరగపెట్టకుండా దగ్గును యిప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు. 157-15. ట్రయల్ 12—13.
చెవుడు పూర్తి కోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147-15. ట్రయల్ రు 17-97 న.పై.
కంటిలోని పొర పక్వమైనా, కాకపోయినా, ఆపరేషన్ లేకుండా రు. 87-97 న.పై.లకు తప్పక నయం చేయబడును.

జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
DR. SHERMAN, F.C.S.
181, R. N. Guha Road, Calcutta-28.

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు
విశాఖపట్టణము-3.

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్సచేయబడును. కుష్టు, బొల్లి, కేన్సర్, క్షయ, పిచ్చి, నపుంసకత్వము, సంతానములేనివారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణఫలమును బడయగలరు

వివరములు తెలియగోరువారు ఒక రూపాయి పంపవలయును

# వేదనోద్భవాలు

## రాళ్లపల్లి గౌరీపతిశాస్త్రి

వాల్మీకి శోకమే శ్లోకము;
లోకానికే అది కావ్యము!
కవిలోని వేదనం సర్వము;
లోకాన్ని మురిపించు కావ్యము.

మానసము రంజించు పద్యము;
లాక్షణిక ఛందో నిబద్ధము.
ఆపాతమగు రాగ మాధుర్యము
శాస్త్ర సంగీత స్వర బద్ధము.

మథితమగు నవనీతము;
మృదుల శీతల స్నిగ్ధము.
కరగి మటుమాయమైె మేఘము,
వర్షించి తీర్చు మన దాహము.

దహనమై ప్రసరించు జ్యోతి
చీకట్లు పోకార్చు కాంతి.
అంతర్యమున రగులు క్లేశము
అందించు జీవులకు యశము!

తమ్ముడిని ఏంచేశా వేంచేశావంటూ చుట్టు ముట్టారు. "తప్పుగదూ? తమ్ముడిని కొట్టచ్చా?" — అంది వాళ్లమ్మమ్మ. "తమ్ముడిని కొట్టావంటే ఇంక నీతో మేమెవ్వరం మాట్లాడం"— అన్నారందరూ. "అస్తమానూ తమ్ముడిని ఎందుకు కొడుతున్నావు? ఇంక నువ్వు నాతో మాట్లాడద్దు. ఫో. తమ్ముడి దగ్గరకు యింక రాకు"— అంది వాళ్ల అమ్మ కోపంగా, అమ్మకూడ తిట్టేసరికి పాపకు దుఃఖం ఆగింది కాదు.

'ఇన్నాళ్లూ తనవెంతో ముద్దుగా చూసే అందరూ, యీ తమ్ముడివల్లకదా తిట్టుతున్నారు. ఇప్పుడీ తమ్ముడు తనకు పోటీ ఎచ్చాడు. ఛీ! ఈ తమ్ముడు పుట్టకపోయినా బాగుండిపోను!' పాప ఆలోచనా స్రవంతి యిలా సాగుతున్నది. ఇవన్నీ ఆ పసి హృదయం వహించలేకపోతున్నది. దానితో అస్తమానూ "తమ్ముడొద్దమ్మా!" అంటూ పేచీలు పెట్టసాగింది. "తప్పు కదూ? అలా అనకూడదు. అలా అంటే కొట్టేస్తాం, జాగ్రత్త!" అంటూ కోప్పడేవారందరూ. ఆ లేత హృదయంలోని బాధ ఎవరి కర్థమవుతుంది?

ఆ మధ్యాహ్నం పాప బయట రాళ్లతో ఆడు

# అపరాధిని

కుంటున్నది. ఇంట్లో అందరూ ఎవరి పనుల్లో వాళ్ళున్నారు. హఠాత్తుగా ఏంతట్టిందో, లేచి ఒక రాయి తీసుకుని చంటిపిల్లాడున్న గదిలోకి వచ్చింది నెమ్మదిగా. దూరంగా నిలబడే ఆ రాయి తమ్ముడిమీదకు గిరాటేసింది. అందరూ అక్కడే ఉన్నారు. కాని, కన్నుమూసి తెరిచే లోపున జరిగిపోయిన ఆ దుర్ఘటనకు ఎవరేం జేయగలరు?

అంతా అయిపోయింది. ఆ పసి ప్రాణం అప్పుడే అనంతవాయువుల్లో కలిసిపోయింది. అందరిమీదా ఉక్రోషంతో తమ్ముడిమీద గిరాటేసిన రాయి, అంత విషాద సంఘటనకు దారి తీస్తుందని పాపకేం తెలుసు?

జరిగిపోయినదానికి సాక్షిగా, అపరాధినిలా తలవంచుకుని నిలబడి ఉంది పాప భయంగా. అందరూ తనకంటే తమ్ముణ్ణే ఎక్కువ యిదిగా చూస్తున్నారన్న ఉక్రోషంతో, అనాలోచితంగా, తను తమ్ముడిమీద గిరాటేసిన రాయే అంత దుస్సంఘటనకు దారి తీసిందని పాప తెలుసుకోగలదా?

* * *

ఇప్పుడింట్లో పసిపాప లేడు. ఇల్లంతా విషాదంగానూ, గంభీరంగానూ భీకరత గొల్పుతున్నది. కటిక మృత్యువును కౌగిలించుకున్న ఆ పసి హృదయం, సర్వకాల సర్వావస్థలందు అందరి హృదయాల్లోనూ మెదులుతూ మన శ్శాంతి లేకుండా భయాందోళనలను గొల్పుతున్నది.

ఒకసారినెమ్మదిగా "తమ్ముడేడీ,అమ్మమ్మా?" అనడిగింది పాప. "నువ్వు కొడుతున్నావని దేవుడి దగ్గరకు పంపించేశామమ్మా. ఇంకొంచెం పెద్దయ్యాక వస్తాడేం!"— అంటూ పాపను పట్టుకు దుఃఖంతో కుమిలిపోసాగిం దావిడ.

ఆ మంచంమీద తమ్ముడు లేడిప్పుడు. ఎక్కువగా అక్కడ కూర్చునే చాలాసేపు ఏడుస్తూ గడుపుతున్నది పాప వాళ్లమ్మ. పాపకేం తోచడంలేదు. "అమ్మా! నాకు తమ్ముడు కావాలమ్మా. ఏడీ తమ్ముడు? మనింటికి రమ్మను. ఇంకెప్పుడూ కొట్టను"— అంది పాప. వాళ్లమ్మ పాపను హృదయానికిహత్తుకుని వెక్కెక్కి ఏడవ సాగింది. ఇదివరకు తమ్ముడు కడుపులో ఉన్నప్పుడు, 'తమ్ముడు కావాలమ్మా!' అనడిగితే, తనను దగ్గరకు తీసుకుని ఆనందంతో ముద్దు పెట్టుకున్న అమ్మలో యిప్పుడీ పరిణామ మేమిటో చిన్నారి పాపకేం తెలుసు?

ఆవేళ తమ్ముడిమీద రాయి గిరాటేసింది. వెంటనే అందరూ తనమీద కోప్పడుతూ హడావుడిగా పరుగెత్తుకొచ్చి, తమ్ముడి చుట్టూ మూగారు. ఆ తర్వాత తమ్ముడిని ఒళ్లో కూర్చోబెట్టుకుని యింట్లో అందరూ చాలాసేపు ఏడ్చారు. ప్రక్కింటి బామ్మగారు వచ్చి, "ఇంక నీకు తమ్ముడు లేడమ్మా. ఆ మాయదారి దేవుడొచ్చి ఎత్తుకెళ్లిపోయాడు" అంటూ కళ్లు తుడుచుకుంది. అందరూ ఏడుస్తుంటే పాపకూ దుఃఖం వచ్చి ఏడ్చింది. ఆ తర్వాత ఎవరో చాలామంది వచ్చారు. తమ్ముడిని తీసుకు వెళ్లిపోయారు. ఎక్కడికో?....ఒక సారి పిన్ని అంది: " 'తమ్ముడొద్దూ' అంటూ ఏడ్చేదానివిగా? అందుకే ఇక్కడుండకుండా వెళ్లిపోయాడు, తమ్ముడు" — అని. అంతే. మళ్లీ రాలేదు తమ్ముడు. అప్పటినుంచీ అస్తమానూ ఎవరో ఒకళ్లు వస్తూనే ఉన్నారు, ఇంటికి. వాళ్లను చూసి అమ్మా వాళ్లూ ఏడుస్తూంటారు, తమ్ముడికోసం. ఆవేళనుంచీ ఇంట్లో ఎవరితో మాట్లాడ్డానికీ పాపకు భయంగానే ఉంది. ఎవరిని కదిలించినా దుఃఖమే- వినిపిస్తున్నది. ఇలాంటప్పుడు తమ్ముడున్నా బాగుండేది; ఇద్దరం ఆడుకుందుం అనుకునేది పాప.

తమ్ముడు లేక శూన్యంగా ఉన్న ఆ యింటినీ, యింటిలోపలి దుఃఖ వాతావరణాన్నీ పాప ఎదుర్కోలేక పోతున్నది. తమ్ముడి గురించి ఎవరితో ఏమి మాట్లాడినా దుఃఖమే సమాధానంగా

రావడంతో, పాప హృదయంలో ఏదో తెలివి దిగులు, భయం ఆవరించాయి. పాలూ అవీ సరిగ్గా త్రాగడం మానేసింది. అందరూ విచార సాగరంలో మునిగి ఉన్న మూలంగా, పాపనెవరూ అంతగా గమనించలేదు. క్రమేపీ రాత్రిళ్ళ కొద్దిగా జ్వరం రావడం మొదలుపెట్టి, రెండు రోజులయేసరికి ఎక్కువలోకి దింపింది. "అమ్మా, తమ్ముణ్ణి యింకెప్పుడూ కొట్టను. మనింటికి తీసుకొచ్చేద్దామమ్మా" — అనసాగింది, అస్తమానూ. ఆ జ్వరం తగ్గుముఖం పట్టక రాను రాను తీవ్రం కాసాగింది. "అమ్మా! నేనూ దేవుడిదగ్గరికెళ్తానమ్మా. తమ్ముణ్ణింక కొట్టను. ఇద్దరం అక్కడే ఆడుకుంటాం" — అంటూ కలవరిస్తున్న పాపనుచూసి అందరి హృదయాలూ బద్దలై పోసాగాయి. "భగవంతుడా! పిల్లాడి కన్యాయం చేసినా, పాపనైనా దక్కించు" — అంటూ ఏడవసాగారంతా.


ఆరోజు... నడిరేయి దాటింది. బయట ప్రకృతిమాత బీభత్సంగా విహారం చేలాయిస్తున్నది. ఉరుములు, మెరుపులు. బయట ఉధాదర గాలికి కిటికీ రెక్కలు దబదబ కొట్టుకోసాగాయి. ఆవేళ పాపకు చాలా ఎక్కువగా ఉంది. ఆరాత్రి గడవడం కష్టమన్నారు డాక్టర్లు. ఆఖరి నిమిషం వరకూ తమ ప్రయత్నలోపం లేకుండా, భగవంతుడిమీదే భారమంతా నిలిపి అన్ని రకాలుగానూ, తమ శాయశక్తులా పాటుపడుతున్నారు, ఇద్దరు డాక్టర్లు అక్కడే ఉండి. ఇంట్లో అందరూ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని, పాపదగ్గరే కూర్చుని ఉన్నారు. ఉండుండి పాప తమ్ముడికోసం కలవరిస్తున్నది. మృత్యుదేవత ఏక్షణాన వచ్చి తలుపుతడుతుందో అన్న భయాందోళనలు అందరి ముఖాల్లోనూ ప్రస్ఫుటమవుతున్నాయి. వీధిలో దూరంగా కుక్కలు శోకాలు పెడుతున్నాయి. ఎక్కడి నుంచో అస్పష్టంగా వినిపిస్తున్నది, భీకరత గొల్పుతూ చావుబాజా ఒకటి. వాయుదేవుడి వీరవిహారానికి సాక్ష్యంగా యింటెదుట ఉన్న చెట్టొకటి కూలిపోయింది.

పాప ఒకసారి కళ్ళు విప్పి చుట్టూ చూసింది. "ఏమిటమ్మా!" అంటూ ఆత్రుతగా మీదకు వంగారంతా. "అమ్మా!" అంది నెమ్మదిగా. "ఇక్కడే ఉన్నానమ్మా"— అంటూ కళ్ళు ఒత్తుకుంటూ, దుఃఖాన్ని ఆపుకోవడానికి ప్రయత్నం చేస్తూ, పాప రెండు చేతులనూ తన చేతుల్లోకి తీసుకుంది వాళ్ళమ్మ. పాప నోటినుంచి ఏం మాటలు వస్తాయోనన్న ఆత్రుతా, ఆందోళనా అందరి ముఖాల్లోనూ కనిపిస్తున్నాయి. "నేనూ తమ్ముడి దగ్గరికెళ్తానమ్మా. తమ్ముణ్ణింక కొట్టనేం?" — అంది నీరసంగా.

అంతే. తల్లి చేతుల్లోంచి పాప రెండుచేతులూ క్రిందకు పడిపోయాయి. తమ్ముడికోసం కలవరిస్తూ, పాప తమ్ముడి దగ్గరకు వెళ్ళిపోయింది. ★



ఐటెక్స్ విందు కుంకుమ వాడు
అనేక ఆకర్షణీయ రంగులలో లభించును. శాస్త్రీయరీతిగా చేయబడిన సువాసనగల కుంకుమ తిలకం.
అరవింద్ లేబరేటరీస్
పి. బి. నెం. 1415, మద్రాసు-17.
తెలంగాణా జిల్లాలకు, హైదరాబాద్ మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు:—
ప్రగతి ఏజెన్సీస్. విజయవాడ 1.

JOLLY RADIO

MODEL No.: JMSE 69
6 వాల్వులు 9 బాండుల ఏసీ/డీసీ రేడియో
రు. 405/- ఎక్సైజుడ్యూటీతో
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్
ఆంధ్రా ఎలక్ట్రికల్ హౌస్
పార్కురోడ్ : విజయవాడ—1.
NAVIN

# తాపీ ధర్మారావుగారి రచనలు
- దేవాలయంమీద బూతు బొమ్మ లెందుకు?
- పెళ్ళి. దాని పుట్టుపూర్వోత్తరాలు ఒక్కొక్కటి రు. 2 50.
- ఆలిండియా అడుక్కుతినేవాళ్ళ మహాసభ
- సాహిత్య మొర్మొరాలు.
- పాతపాళీ. ఒక్కొక్కటి రు. 2-00.

(పోస్టేజి అదనం)
దొరకు చోట్లు: 1. విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ—4.
2 చందా నారాయణశ్రేష్ఠి. సికింద్రాబాద్.


# పూవు మీ అదృష్టం చెప్పగలదు
మీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, మీ సరియైన పర్యవసానము మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, సమయమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయితు 12 మాసముల లోపల మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగ విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విద్య విశేషములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు. 1-25 వి. పి. లకు మా. తము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేమైనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మా భోగట్టా తృప్తిగా లేని ఎడల పైకం వాపసు. ఒకసారి పరీక్షించండి. ఇంగ్లీషులో వ్రాయండి.
Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AW): JULLUNDUR CITY.